www.vishalabharati.com
epaper:vishalabharati.com

ఆదివారం, హైదరాబాద్
05 నవంబర్ 2023

# విశాల భారతి

GREATER HYDERABAD

తెలుగు దినపత్రిక



'సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు' 2



ఎవరెన్ని అడ్డంకులు కల్పించిన

## మీకోసం వస్తున్నా

పాలమూరు ట్రస్ట్ ద్వారా నాకు తోచిన సహాయం అందించి అండగా నిలిచాను.ప్రజల మధ్య ఉండి ప్రజాసేవ చేయాలనుకున్న బీజేపీ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాలనుకున్న నాకు ఆ అవకాశం దక్కకుండా చేశారు.ఎవరెన్ని అడ్డంకులు, ఇబ్బందులు కల్పించిన మీకు

2



## రామ్మోహన్‌గౌడ్ ఇంటికి వెళ్లిన సుధీర్‌రెడ్డి..

- మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు అని క్లారిటీ
- ఎల్బీనగర్ ఎన్నికల ప్రచారానికి ఆహ్వానం
- 2028లో ఆయన ఎమ్మెల్యే అవుతారని ధీమా

7



## మహేశ్వరంలో కమలం గెలుపు ఖాయం

మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాల, మహేశ్వరం

5



# కేసీఆర్ సింహం లాంటోడు ... సింగిల్ గానే వస్తాడు

- షాద్ నగర్ గడ్డపై రాహుల్ సవాల్ స్వీకరిస్తున్నా..!
- ఢిల్లీ దొరలకు,తెలంగాణ ప్రజలకు మధ్య పోటీ.
- ఢిల్లీ దొరలకు తెలంగాణ దెబ్బేందో రుచి చూపించాలి.
- షాద్ నగర్ ఎమ్మెల్యేగా మరోసారి అంజయ్యను గెలిపించండి
- షాద్ నగర్ రోడ్ షో లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**షాద్ నగర్- విశాలభారతి:** తెలంగాణలో ఒక బక్క పల్చ కేసీఆర్ ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఇతర రాష్ట్రాల నుండి గుంపులు గుంపులుగా వస్తున్నారని కేసీఆర్ సింహం లాంటోడు సింహం సింగిల్ గానే వస్తుందని పందులే గుంపులుగా వస్తాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ బిజెపిపై మండిపడ్డారు. షాద్ నగర్ రోడ్ షో వేదికగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన సెటైర్లు వేశారు. షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అధ్వర్యంలో జరిగిన రోడ్ షోకు నియోజక వర్గ నలుదిక్కుల నుండి భారీగా జనాలు తరలివచ్చారు. స్థానిక చౌరస్తా నలువైపులా కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు నిండిపోయారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా

..మిగతా |2| లో



## చెంగిచర్లలో మల్లా రెడ్డికి నిరసన సెగ

- మురుగుతో అవస్థలు .. మురుగునీటి దుర్గంధంతో కాలనీవాసులకు ఇబ్బందులు.
- కాన్వాయి నీ అడ్డుకున్న హిమగిరి,అయోధ్య, ప్రగతి నగర్ కాలనీ వాసులు...
- తమ కాలనీ సమస్య పరిష్కరించకుంటె ఓటు వేయం..
- తమ కాలనీలోకి రాజకీయ నాయకులు రావద్దంటున్న మహిళలు..

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్, చెంగిచర్ల చింతల్ చెరువు నుండి రెండు రోజులుగా కాలనీలో ప్రవహిస్తున్న కాలవ నుండి ధుర్వాసన ఎక్కువ రావడంతో కాలనీ వాసులు చెరువు పక్క నుండి మురుగు నీరు మళ్ళించడం చూసి కంగు తిన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో వెంటనె కాలనీ వాసులు అధిక సంఖ్యలో ఆందోళనకు దిగారు. సమస్య భారించలేక కాలనీ

..మిగతా |3| లో



## కండువాల రంగులు మారుతున్నాయి

- ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకుల జంపింగ్ లు.
- షాద్ నగర్ జోరందుకున్న చేరికలు.
- ముంచేదెవరినో, తేల్చేదెవరినో.

షాద్ నగర్ ,విశాలభారతి: ఎన్నికలు సమీపిస్తున్నాయి.దీంతో పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతోనే రాజకీయాలు వేడెక్కాయి. ప్రత్యర్థుల బలాన్ని తగ్గించేందుకు ఆయా పార్టీల నేతలపై ప్రధాన పార్టీలు వల విసురుతున్నాయి.తమ బలం పెంచుకునేందుకు ఇతర పార్టీలలోని నాయకులకు వల వేస్తున్నాయి.దీంతో పలువురు నేతలు తమ కండువాల రంగులు తేలిగ్గా మార్చేస్తున్నారు.ఎవరు ఏ పార్టీలో వున్నారో అర్థం కాని

..మిగతా |2| లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దినపత్రిక

GREATER HYDERABAD

GENERAL NEWS

www.vishalabharati.com
epaper:vishalabharati.com



ఆదివారం, 05 నవంబర్ 2023
హైదరాబాద్

# కేసీఆర్ సింహం లాంటోడు ... సింగిల్ గానే వస్తాడు

- **షాద్ నగర్ గడ్డపై రాహూల్ సవాల్ స్వీకరిస్తున్నా..!**
- **ఢిల్లీ దొరలకు,తెలంగాణ ప్రజలకు మధ్య పోటీ.**
- **ఢిల్లీ దొరలకు తెలంగాణ దెబ్బేందో రుచి చూపించాలి.**
- **షాద్ నగర్ ఎమ్మెల్యేగా మరోసారి అంజయ్యను గెలిపించండి**
- **షాద్ నగర్ రోడ్ షో లో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్**



**షాద్ నగర్ విశాలభారతి**:తెలంగాణలో ఒక బక్క పల్చ కేసీఆర్ ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్, బిజెపి నాయకులు ఇతర రాష్ట్రాల నుండి గుంపులు గుంపులుగా వస్తున్నారని కేసీఆర్ సింహం లాంటోడు

సింహం సింగిల్ గానే వస్తుందని పందులే గుంపులుగా వస్తాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ బిజెపిపై మండిపడ్డారు. షాద్ నగర్ రోడ్ షో వేదికగా ప్రతిపక్ష పార్టీలపై ఆయన సెటైర్లు వేశారు. షాద్ నగర్ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ అధ్వర్యంలో జరిగిన రోడ్ షోకు నియోజక వర్గ నలుదిక్కుల నుండి భారీగా జనాలు తరలివచ్చారు. స్థానిక చౌరస్తా నలువైపులా కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు నిండిపోయారు. ఈ సంధర్భంగా బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డిలు చేరారు. వారికి మంత్రి కేటిఆర్ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సంద్భంగా కేటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో కర్ణాటకకు చెందిన నాయకులను దిగుమతి చేసుకుంటే, బిజేపీ గుజరాత్ నాయకులను రప్పిస్తుందని తెలంగాణ లో ఈ పార్టీలకు మొగోల్లు లేరా అని ఈ సంధర్భంగా ప్రశ్నించారు. దీని కోసమే మంత్రి కేటిఆర్ తేలు కథను గులాభీ శ్రేణులకు చెప్పడంతో కార్యకర్తలు నవ్వుకున్నారు. నల్లదనం తెస్తానన్న మోడీ తెల్లముఖం వేశారని బిజెపి పై సెటైర్లు వేశారు. ఎవరి ఖాతాలోనైనా 15 లక్షలు పడ్డాయానని ప్రశ్నించారు. గుజరాత్ గులాములకు తెలంగాణ ప్రజలు తలవంచరని అన్నారు. అదేవిధంగా రాహుల్ గాంధీ తనకు ఇష్టం వచ్చినట్లు ఎవరో రాసిచ్చిన స్క్రిప్టులు చదువుతున్నారని తెలంగాణలో జరిగిన అభివృద్ధిపై చర్చించేందుకు తను చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నానని అన్నారు. ఈ ఎన్నికల్లో ఒక కేసీఆర్ ను కొట్టడానికి ఎక్కడినుండో తెలంగాణకు వస్తున్నారని అన్నారు. కెసిఆర్ ను ఎదుర్కొనేందుకు 15 మంది సీఎంలు, కేంద్ర మంత్రులను దింపితే కాంగ్రెస్ పార్టీ సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, డీకే శివకుమార్ సిద్ధిరామయ్య వంటి నాయకులను తెచ్చుకుంటుందని అన్నారు. ఎవరెవరు వస్తారో చూసుకుందాం రండి అంటూ సవాల్ విసిరారు. నవంబర్ 30న ప్రజలు కార్యకర్తలు తమ ఓటును పెద్ద ఎత్తున కారు గుర్తుపై వేయాలని పిలుపునిచ్చారు. 1968 లో 320 మందిని పొట్టన పెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదీ కాదా అని ప్రశ్నించారు. 1956 నుండి 2014 వరకు తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీతో కొట్లాడితే 2014 నుండి 2023 వరకు బిజెపితో పొరడాల్సి వస్తుందన్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీలు రెండు ఒకటేనని తెలంగాణలో వాటికి సత్తా లేదన్నారు. కాంగ్రెస్ బిజెపి సన్నాసులతో అయ్యేదేమీ లేదని అన్నారు. పార్టీ టికెట్ కావాలన్నా, బీఫామ్ కావాలన్నా, అంతెందుకు కనీసం బాత్రూం పోవాలన్నా బిజెపి కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ పర్మిషన్లు తీసుకోవాలన్నారు. జేబులో వంద రూపాయలు నోట్ పెట్టుకుని కిందపడ్డ చిల్లర కోసం వంగితే వందనోటు మాయమవుతుందని, చిల్లరేమో కాంగ్రెస్ బిజెపిలో అయితే కడక్ నోటు కేసీఆర్ అని అన్నారు.

సాగునీటి కోసం ఎంతోకాలంగా ఇబ్బందులు పడుతున్న షాద్నగర్ ప్రాంత వాసులకు తొందర్లోనే సాగునీరు అందించి తీరుతానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 93 లక్షల మంది తెల్ల రేషన్ కార్డు దారు లందరికీ ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా అందిస్తామని అంతేకాక ప్రతి ఒక్కరికి సన్నబియ్యం సరఫరా చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రజలందరినీ కడుపులో పెట్టి చూసుకుంటూ అందర్నీ ఆదుకుంటామని తెలిపారు. రాహుల్ గాంధీ మోదీలతో ఊరు కాలదు పీరు లేవదు అని ఎద్దేవా చేశారు. కర్ణాటక ఢిల్లీ నుండి వలస వచ్చిన నాయకులకు తెలంగాణ ప్రజలు నవంబర్ 30న గట్టి సమాధానం ఇస్తారన్నారు. ఎమ్మెల్యే అంజన్న ఎప్పుడన్నా ఎవరికైనా ఫోన్ లు లేపకపోతే, అనుకోకుండా ఎవరితోనైనా మాట్లాడకపోతే, నమస్కారం పెట్టకపోయినా తీసుకోకపోయినా ఎవరు అలగవద్దన్నారు. కొందరు గునుగుతారని ఇవన్నీ సర్వసాధారణమైనవని అంతా మనవారేనని అలుగుడు అలుగుడే... గునుగుడు గునుగుడే... ఒట్లు మాత్రం కారు గుర్తుకు గుద్దుడు.. గుద్దుడే నని కేటిఆర్ అన్నారు. అంజన్న మంచోడని తప్పు పట్టవద్దని శ్రేణులకు సూచించారు. కేటీఆర్ రోడ్ షోలో కాంగ్రెస్ పిసిసి సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ నాగర్ కుంట నవీన్ రెడ్డి పార్టీలో చేరారు. వారికి కండువాలు వేసి మంత్రి కేటీఆర్ ఆహ్వానించారు. శ్రీనివాస్ నవీన్ రెడ్డి ఇద్దరు తన సోదరులు అంటూ కేటీఆర్ సంబోధించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను మూడోసారి బలపరిస్తే ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఈ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి కారు గుర్తును గెలిపించాలని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు తను ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ వర్గాలు, మైనారిటీ విభాగం నాయకులు, ఇతర విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు



# ఎవరెన్ని అడ్డంకులు కల్పించిన మీకోసం వస్తున్నా

- **ఆశీర్వదించి మీకు సేవ చేసే అవకాశం కల్పించండి.**
- **ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** పాలమూరు ట్రస్ట్ ద్వారా నాకు తోచిన సహాయం అందించి అండగా నిలిచాను.ప్రజల మధ్య ఉండి ప్రజా సేవ చేయాలనుకున్న బీజేపీ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాలనుకున్న నాకు ఆ అవకాశం దక్కకుండా చేశారు.ఎవరెన్ని అడ్డంకులు, ఇబ్బందులు కల్పించిన మీకు సేవ చేయాలన్న నా సంకల్పంను ఏమి చేయలేరు. అందుకే మీకోసం ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వస్తున్న ఆశీర్వదించి గెలిపించి మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని కేశంపేట, లింగంధన, తొమ్మిదిరేకుల, కాకునూరు, మల్లాపూర్,గూడూరు,మల్లాపూర్ తండా,మాక్తగూడలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో మహిళలు,ప్రజలు విష్ణువర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా పివిఆర్ మాట్లాడుతూ తన ట్రస్ట్ ద్వారా చేసిన సేవా కార్యక్రమాలతో మీఇంటి మనిషిగా మీకు దగ్గరయ్యానని,తనకు మద్దతుగా ఇంత పెద్ద ఎత్తున మహిళలు,ప్రజలు తరలిరావడం ఎంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు.మీ అందరి ధైర్యంతోనే ఈ ఎన్నికలలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుతో మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించి మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో పసుల నర్సింహా యాదవ్,కొడిచర్ల సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఆకుల ప్రదీప్, ఐలయ్య,తిరుపతి, కర్రెడ్ల నరేందర్ రెడ్డి,హన్మంత్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,గోపాల్ రెడ్డి,సుభాష్,అనిల్,సంగెం శ్రీను, జగదీశ్వర్ రెడ్డి,మహేష్, అనెమోని కృష్ణ యాదవ్,పారేష్ యాదవ్,దాసరి యాదయ్య యాదవ్, దాసరి మల్లేష్,నక్క శ్రీనివాస్,అల్లం ప్రతాప్,తోట కృష్ణయ్య,వెంకటయ్య,బి నర్సింహాయాదవ్,దుర్గం అమ్రేష్ యాదవ్, మహిళలు,పివిర్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సుధీర్‌రెడ్డికి జన నీరాజనం



- **హస్తినాపురం డివిజన్‌లో జోరుగా ప్రచారం**
- **కారు గుర్తుకు ఓటేస్తామని కాలనీ సంఘాల తీర్మానం**
- **బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని భరోసా**



**ఎల్బీనగర్, విశాల భారతి :** ఎల్బీనగర్‌లో బీఆర్ఎస్ఎమ్మెల్యే , అభ్యర్థి సుధీర్‌రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆయనకు నియోజకవర్గ ప్రజలు అడుగడుగునా మంగళహారతులు, గజమాలలతో జన నీరాజనం పడుతున్నారు. ఆదివారం హస్తినపురం డివిజన్ పరిధిలోని నల్ల పోచమ్మ దేవాలయంలో సుధీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి నగర్, భూపేష్ గుప్తా నగర్, ఆదర్శనగర్ నగర్, వాంబే కాలనీ, నందనవనం, ఇంద్రసేనారెడ్డి నగర్, దేవి నగర్ నందు ఇంటి ఇంటికి తిరుగుతూ పాదయాత్ర చేశారు. కొన్నిచోట్ల కాలనీ సంఘాలు, అసోసియేషన్లు, బస్తీవాసులు,వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి కారు గుర్తుకు ఓటు వేస్తామని తీర్మానాలు చేశారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం చేశానని తెలిపారు. సీఎం కేసీఆర్ మేనిఫెస్టో చూసి ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే రెట్టింపు అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పద్మ శ్రీనివాస్ నాయక్, డివిజన్ అధ్యక్షుడు సత్యం చారి, మహిళా అధ్యక్షురాలు ఆది లక్ష్మి, సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఉదయ్ రెడ్డి,శివారెడ్డి, అనిత డివిజన్ పరిధిలోని సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, యువ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు, పలు కాలనీ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# 'సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు'

**తుర్కయంజాల్, విశాలభారతి:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తామని ఆ పార్టీ అభ్యర్థి, సీనియర్ నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ లక్ష్మీనగర్ కాలనీలో సేవాలాల్ మహరాజ్‌కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలతో మమేకమై కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములను విక్రయించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం చుట్టపక్కల భూములను హెచ్ఎండీఏకు అప్పగించి వెంచర్లు ఏర్పాటు చేశారని, ఎన్నో ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్న ఆ భూములను ప్రభుత్వం అక్రమంగా లాక్కొందని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ సారి కాంగ్రెస్ గెలుపు పక్కా అని అన్నారు. ఇబ్రహీంపట్నం గడ్డపై ఈసారి ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మోహన్ నాయక్, డా. రాగ్యానాయక్, దేశ్యా నాయక్, రాజు నాయక్, మంగ్లా నాయక్, రమ్యనాయక్, ఎస్.శంకర్ నాయక్, జె. లచ్చు నాయక్, ఎస్. దస్రు నాయక్, ఆర్. మంగ్యా నాయక్, ఆర్.రవి నాయక్, భూరో నాయక్, శ్రీరాములు నాయక్, దేసు నాయక్, శ్రీశైలం నాయక్, డీసీఎం శ్రీను నాయక్, లక్ష్మణ్ నాయక్, వి.వెంకట్ నాయక్, లక్ష్మణ్ నాయక్, ఈ. నరేష్ నాయక్, ఎం. శర్మ నాయక్, యూత్ టీమ్ పాల్గొన్నారు.



## రానున్న ఎన్నికల్లో వడ్డెరలకు ప్రాధాన్యత కల్పించాలి

- వడ్డెర జేఏసి చైర్మన్ పల్లపు యాదయ్య
- శేరిలింగంపల్లిలో వడ్డెర జేఏసి సమావేశం

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వడ్డెర కులస్తులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని శేరిలింగంపల్లి వడ్డెర జేఏసి కమిటీ డిమాండ్ చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర జేఏసీ కమిటీ సమావేశం ఆదివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్ కాలనీ వడ్డెర బస్తిలో నిర్వహించారు. ఈ సమావేశంలో వడ్డెర జేఏసీ కమిటీ సభ్యులు,వివిధ డివిజన్ల బస్తీల నుండి వడ్డెర నాయకులు పాల్గొని వడ్డెరల సమస్యలపై చర్చించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం జేఏసీ చైర్మన్ యాదయ్య,వైస్ చైర్మన్ ముద్దంగుల మల్లేష్, కన్వీనర్ ముద్దంగుల తిరుపతి, ముద్దంగుల బాలరాజు లు మాట్లాడుతూ..శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఒక లక్ష 15వేల మంది వడ్డెరలు ఉన్నారని,అందులో 80 వేలపై చిలుకు మంది ఓటర్లు ఉన్నారని అన్నారు.గత ప్రభుత్వాలు వడ్డెరలకు సరైన గుర్తింపు ఇవ్వకుండా,వారికి న్యాయం చేయలేదని, వెల్లడించారు. వడ్డెరలకు రాష్ట్రంలో తగినంత గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 30న జరగనున్న ఎన్నికల్లో వివిధ పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థులు వడ్డెరలను గుర్తించాలని, వడ్డెరల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే అభ్యర్థులకే తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం వడ్డెర జెఏసి కో కన్వీనర్స్ కోమ్మ రాజుల రవికుమార్, తాయప్ప, కమిటీ సభ్యులు మంజల గంగాధర్, ఓర్సు సుబ్రహ్మణ్యం, ఆలకుంట నరసింహ, వల్లెపు నారాయణ, వల్లెపు మల్లేష్, వల్లేపు శ్రీను, పల్లపు గోపయ్య, ఆలకుంట తిరుపతి, పల్లపు శ్రీను, పల్లపు నాగో రావు తదితరులు పాల్గొన్నారు.

## దళితులు రాజకీయ శక్తిగా ఎదగాలి



దళితులు రాజకీయ శక్తిగా ఎదగాలి

దళిత ఐక్యవేదిక దసరా మిలాప్ లో వక్తలు.

ముషీరాబాద్,విశాల భారతి: దేశ వ్యాప్తంగా దళితులు వెనుకబడిన వర్గాల ప్రజలు రాజకీయ శక్తిగా ఎదగాలని దళిత ఐక్యవేదిక పేర్కొంది. రాజ్యాధికారం ద్వారానే దళితులు గిరిజనులు వెనుకబడిన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కాగలరని సూచించింది. దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో దసరా మిలాప్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గజ్జల సూర్యనారాయణ, రూపుల వివేకానంద, గడ్డం నవీన్ సమన్వయం చేయగా కార్పొరేటర్ రచన శ్రీ, గ్రేటర్ నాయకులు ఎమ్మెన్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిన దళితుల పట్ల నేటికీ కుల వివక్షత కొనసాగుతుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో ఈ సమాజం అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో కులవివక్షత సైతం కొత్త కొత్త పోకడలను అవలంబిస్తూ దళిత అభివృద్ధికి ఆటంకంగా మారుతుందన్నారు. దళిత సమాజంలో ఎన్ని కులాలు ఉన్నా రాజకీయాలకు అతీతంగా వారంతా ఒకే తాటి పై కొచ్చి ఐక్యతను చాటుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న రోజుల్లో దళితులు ఐక్యత దిశగా దళిత ఐక్యవేదిక మరింత కృషి చేయాలని సూచించారు. దసరా మిలాప్ ను పురస్కరించుకొని వివిధ పార్టీల సంఘాల నాయకులను దళిత ఐక్యవేదిక ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో తిరుమల్ రావు, గడ్డం రమేష్, హరీష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## చెంగిచర్లలో మల్లా రెడ్డికి నిరసన సెగ

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్, చెంగిచర్ల చింతల్ చెరువు నుండి రెండు రోజులుగా కాలనీలో ప్రవహిస్తున్న కాలవ నుండి ధుర్వాసన ఎక్కువ రావడంతో కాలనీ వాసులు చెరువు పక్క నుండి మురుగు నీరు మళ్ళించడం చూసి కంగు తిన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో వెంటనె కాలనీ వాసులు అధిక సంఖ్యలో ఆందోళనకు దిగారు. సమస్య భారీంచలేక కాలనీ వాసులు జె సి బీ సహాయంతో తో చెరువు వద్ద మురుగు నీటికి అడ్డుగా మట్టి వెస్తున్న సమయంలో అటుగా మేడిపల్లిలో బైక్ ర్యాలీ ప్రచారం కార్యక్రమం కోసం వెలుతున్నా మంత్రి మల్లా రెడ్డి కాన్వయ్ ను గమనించిన కాలనీ వాసులు కాన్వయికి ఎదురురుగా వెల్లి కాన్వాయని అడ్డుకుని నిరసన తెలిపారు. తమ సమస్యను పరిష్కరించాలంటూ నినాదాలు చెసారు. గతంలో ఈ కాలనీలలో వర్షం పడినప్పుడు ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఎస్ఎండిపి పనులు పూర్తి కాకపోవడంతో సమస్యలు పునారావృతం అవుతునె ఉన్నాయని మంత్రికి కాలనీవాసులు మోరపెట్టుకున్నారు. ఎంతో మంది రాజకీయ నాయకులకు తమ సమస్య వెళ్ళబుచ్చుకున్నా ఏ ఒక్కరు తమ సమస్యకు శాశ్వత పరిశ్కారం చూపడంలేదని బాదితులు వాపోయారు. దుర్వాసనతో ఇండ్లలో ఉండలేని పరిస్తితి రోజు రోజుకు ఎక్కువ అవుతుందని బోరు నీళ్ళు కూడా కలుషితమయ్యాయని వాడుతుంటె చర్మం పై దురదలు వస్తున్నాయని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చెసారు.

మల్లా రెడ్డి మాట్లాడుతూ.. కాంట్రాక్టర్ కృష్ణ మోసంగిచాడని అందువల్ల ఆ కాంట్రాక్ట్ రద్ద యిందని మీ సమస్యను త్వరలోనె పరిష్కరిస్తానని, రాని పక్షంలో మీరు నాకు ఓటు వేయకండి అంటూ నోరుజారారు. చెంగిచర్ల చింతల్ చెరువు నుండి మురుగు నీరు మల్లించి హిమగిరి కాలనీ, అయోధ్య నగర్ కాలనీలో ప్రవహించకుండా మీ కాలనీకి వచ్చి సమస్య పరిష్కరిస్తానని బరోసా ఇచ్చారు...

కాలనీ మహిళ మాట్లాడుతూ... హిమగిరి కాలనీ మస్యలకు నిలయం అని , చింతల్ చెరువు నుండి వచ్చె మురుగు నిటి వల్ల తమ ఇండ్లలో దర్వాసన వస్తుందని వాంతులు అవుతున్నాయని , అప్పుడప్పుడు పాములు కూడ వస్తున్నాయని అన్నారు. కాలనీలో డ్రయినేజి వ్యవస్త అస్తవ్యస్థంగా ఉందని ఎంత మంది నాయకులకు విన్న వించుకున్న స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చెసారు. పీర్జాదిగూడ మేయర్ గత ఎన్నికల సమయంలో సమస్య పరిష్కరిస్తామని చెప్పి ఇన్ని సంవత్సరాలు అవుతున్న స్పందించడంలేదని సమస్య పరిష్కరిస్తెనె నాయకులు తమ కాలనీలోకి రావాలని.. పరిష్కరించకుంటె తమ కాలనికి ఓటు అడగటానికి రావద్దని తాము ముక్కుమ్మడిగా ఎవ్వరికి ఓటు వేయమంటు ఆవేదన వ్యక్తంచేసారు.




## కండువాల రంగులు మారుతున్నాయి

- ఎన్నికలు సమీపిస్తున్న వేళ నాయకుల జంపింగ్ లు.
- షాద్ నగర్ జోరందుకున్న చేరికలు.
- ముంచేదెవరినో, తేల్చేదెవరినో.

**షాద్ నగర్ ,విశాలభారతి:** ఎన్నికలు సమీపిస్తున్నాయి.దీంతో పార్టీలు తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి.ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతోనే రాజకీయాలు వేడెక్కాయి. ప్రత్యర్థుల బలాన్ని తగ్గించేందుకు ఆయా పార్టీల నేతలపై ప్రధాన పార్టీలు వల విసురుతున్నాయి. తమ బలం పెంచుకునేందుకు ఇతర పార్టీలలోని నాయకులకు వల వేస్తున్నాయి.దీంతో పలువురు నేతలు తమ కండువాల రంగులు తేలిగ్గా మార్చేస్తున్నారు.ఎవరు ఏ పార్టీలో వున్నారో అర్థం కాని పరిస్థితి ప్రస్తుతం నెలకొంది అంటే అతిశయోక్తి కాదేమో.ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో షాద్ నగర్ నియోజకవర్గంలో అన్ని పార్టీల నాయకులు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఒక పార్టీ వారు మరో పార్టీ వారిని తమ పార్టీలో చేర్చుకుంటూ పార్టీని బలోపేతం చేసుకుంటూ తమ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా అంజయ్యయాదవ్, కాంగ్రెస్ అభ్యర్థిగా వీర్లపల్లి శంకర్,బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్య,బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పి. ప్రశాంత్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి లు బరిలో నిలిచారు. అన్ని పార్టీల నాయకులు నియోజకవర్గంలో పర్యటిస్తూ తమని గెలిపించాలంటూ గ్రామాల్లో ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉంది. ఇక్కడే ఒక సమస్య వచ్చి పడింది. ఆయా పార్టీల నుండి వచ్చి చేరిన కార్యకర్తలు తుదకంటూ పార్టీలోనే ఉంటూ తమ గెలుపుకు కృషి చేస్తారో లేదో అనే బెంగ నాయకులకు పట్టుకుంది.గ్రామాల్లోకి ఏ పార్టీ నాయకుడు వస్తే ఆ పార్టీ కండువా కప్పుకుంటూ కొందరు రోజురోజుకు పార్టీ కండువా మారుస్తూ నాయకుల గుండెల్లో గుబులు రేపుతున్నారు. ఎన్నికలు దగ్గర పడుతుండడంతో వారిని ఏమన్నా అంటే ఓటు వేస్తాడో లేదో అని నాయకులు ఏమనని పరిస్థితి నెలకొంది. చివరకు వాడు ఏ కండువా కప్పుకుంటాడో ఏ పార్టీకి ఓటు వేస్తాడో తెలియక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ప్రధాన పార్టీలకు ఈతలనొప్పి ఎక్కువ.

షాద్ నగర్ లో అధికార బిఆర్ఎస్,కాంగ్రెస్ ల మధ్య తీవ్రపోటీ నెలకొంది.దీంతో పార్టీ బలోపేతానికి ఇరు పార్టీలు తమ శక్తి నోడుతున్నాయి. ఇటీవలే బిఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి,మైనార్టీ నేత, జమృద్ ఖాన్ తో పాటు చాలా మంది కాంగ్రెస్ లో చేరిపోయారు. దీంతో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించి అసంతృప్తిగా వున్న మాజీ జడ్పీ వైస్ చైర్మన్ నాగరకుంట నవీన్ రెడ్డి, కాంగ్రెస్ పీసీసీ సభ్యులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ లతో పాటు చాలా మంది కౌన్సిలర్ లు, నాయకులు బిఆర్ఎస్ లో కేటీఆర్ సమక్షంలో చేరిపోయారు.అదేవిధంగా బీజేపీ పార్టీ అభ్యర్థిగా ముదిరాజ్ వర్గానికి చెందిన అందె బాబయ్యను ప్రకటించడంతో చాలా మంది ముదిరాజ్ లు బీజేపీ కండువా కప్పుకుంటున్నారు. ఈసారి షాద్ నగర్ రాజకీయం రసవత్తరంగా ఉండనుంది. నాయకులు పార్టీలు మారుతున్నారు. మరి అవి ప్రజలను ఆ పార్టీలకు ఓట్లుగా మలుస్తాయా లేదా వేచి చూడాల్సిందే.





# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి పెరుగుతున్న మద్దతు

- **జోరుగా కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు**
- **బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుంచి భారీ చేరికలు**
- **ఇంద్రేశంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే జీఎంఆర్**

పటాన్ చెరువిశాలభారతి
బీఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి అన్ని వర్గాల నుండి రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. ఎన్నికల సందర్భంగా ఆయన ప్రచారంలో దూసుకెళ్తున్నాడు. ఇందులో భాగంగా కుల సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనాలు జోరుగా సాగుతున్నాయి. సమావేశాలు ఏర్పాటు చేసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారు. బీజేపి, కాంగ్రెస్ పార్టీలో నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరికల పరంపర కొనసాగుతూనే ఉంది. ఆదివారం
పటాన్ చెరు నియోజకవర్గంలో నిర్వహించిన వివిధ కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనాల్లో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బాలాజీ కన్వెన్షన్ సెంటర్లో అల్లూరి సీతారామరాజు క్షత్రియులు, పటాన్ చెరులో శ్రీకాకుళం సంక్షేమ సంఘం, శెట్టిబలిజ కులస్తులు, అమీన్ పూర్ మున్సిపల్ వెలమ సంక్షేమ సంఘం, ఇస్నాపూర్ రాయలసీమ సంక్షేమ సంఘం, రామచంద్రాపురంలో అగ్నికుల క్షత్రియ కుల సంఘం, పటాన్ చెరు పట్టణంలోని జేపీ కాలనీ శ్రీ ఉమా మహేశ్వర దేవాలయంలో వీరశైవ లింగాయత్ సమాజం, పటాన్ చెరులో ముస్లిం మైనారిటీ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పటాన్ చెరు మండలం ఇంద్రేశం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయి కాలనీలో గల సాయిబాబా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం, కాలనీలోని ఇంటింటికి వెళ్లి కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్ విజయానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని సుల్తాన్ పూర్, చిన్నకంజర్ల, క్యాసారం గ్రామాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీల నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన టిల్లు, కార్తీక్, శ్రీకాంత్, ప్రమీల, తదితరులు తమ అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గులాబీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాల్లో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, బీఆర్ఎస్ సర్కిల్ అధ్యక్షుడు పరమేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల నేతలు, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.







# మామ గెలుపు కోసం ... కోడళ్ళ ప్రచారం

**బిజెపి అభ్యర్థి అందె బాబయ్య గెలుపుకై ముగ్గురు కోడళ్ళ ప్రచారం.**

షాద్ నగర్,విశాలభారతి: సుదీర్ఘ రాజకీయ జీవితం ఆయన సొంతం.దాదాపు 40ఏళ్ళ రాజకీయ జీవితంలో మొదటి సారి ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం దక్కింది. దీంతో మామగారి గెలుపు కోసం కోడళ్లు ప్రచార పర్వంలో చురుకుగా దూసుకు పోతున్నారు. ఇంటింటికి తిరుగుతూ మహిళల నుదిటిన బొట్టు పెట్టి మరీ తమ మామ గారికి ఎమ్మెల్యే గా ఒక్క అవకాశం ఇవ్వమని ఓటు అడగటం అందరినీ ఆకట్టుకుంటుంది. బీజేపీ అభ్యర్థి అందె బాబయ్య కు మద్దతుగా అయన కోడళ్లు సరిత,మాధురి,దివ్య లు ముగ్గురు తమ బంధువులైన లక్ష్మి, సంజన, సోనీ, అనిత, ప్రమీల లతో కలసి ఆదివారం పట్టణంలోని సాయిబాబా కాలనీ, సాయిప్రియ కాలనీ, పోచమ్మ గుడి కాలనీ లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసీ భారీ మెజారిటీతో అందెబాబయ్యను ఆశీర్వదించాలని కోరారు.



# శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**కాంగ్రెస్ గూటికి చేరిన సిద్దిక్ నగర్ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో పెరుగుతున్న ఆదరణను చూసి ఇతర పార్టీల నాయకులు వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు. కొండాపూర్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపాల్ యాదవ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు ఆదివారం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనను గెలిపిస్తే శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల అభివృద్ధి చేసి అగ్రగామిగా నిలబెడతానన్నారు.ఈ కార్యక్రమంలో నందు,గోపాల్ గౌడ్,జమాల్,రవియాదవ్, అలీ,విక్రమ్,రామ,ఇమ్రాన్, గణేష్,రాజు,రవి, శ్రీను, ఫారూఖ్,ఇమ్రాన్,అబ్దుల్,జమాల్,ఇస్మాతియక్,రవీందర్,ఇజ్రాయిల్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీట వేసిన రాజకీయ పార్టీలకే మద్దతు..

**ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్...**



**హైదరాబాద్,విశాల భారతి:** తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి రానున్న ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు పెద్ద పీట వేయాలని ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివ ముదిరాజ్ డిమాండ్ చేశారు.60లక్షలు కలిగిన ముదిరాజ్ లను తెలంగాణలో ఉన్న అధికార , ప్రతిపక్ష పార్టీలు కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలుగా చూస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో శివ ముదిరాజ్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో రాజకీయ పార్టీలకు కాకుండా, ముదిరాజ్ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించుకోవాలని తెలంగాణలో ఉన్న యావత్ ముదిరాజ్ సమాజానికి పిలుపునిచ్చారు. రాజకీయ పార్టీలు ముదిరాజ్ కులం మధ్య వైరం పెట్టి కులాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తారని,కావున ముదిరాజ్ సమాజం ఎల్లప్పుడు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ముదిరాజ్ కులం, అభివృద్ధి , సంక్షేమం కోసం పాటు పడే నాయకులనే ఎన్నుకోవాలని, కులానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు లేని నియోజక వర్గంలో బిసి కులానికి చెందిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అనంతరం ముదిరాజ్ ల మేనిఫెస్టో ను విడుదల చేశారు.ఇందులో భాగంగా ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్న బీసీ డీ నుండి బీసీ ఏ లోకి మార్చాలని,ముదిరాజ్ ల అభివృద్ధి కోసం 1000కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత , స్థానిక ,జిల్లా, రాష్ట్ర స్థాయిలో నామినేటెడ్ పదవులు , కార్పొరేషన్ చైర్మన్లు గా నియామకం హామీ ఇవ్వాలని, ముదిరాజ్ మహిళా సాధికారత కోసం పాటు పడలని , ముదిరాజ్ ల చరిత్ర, సంస్కృతిని అధ్యయనం చేయడం కోసం ఒక ప్రత్యేక స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ చైతన్య వేదిక రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కురుమూర్తి, బ్రమెంద్ర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి ఉదయ్, రాష్ట్ర మహిళా నాయకురాలు ప్రేమలత ముదిరాజ్, రాష్ట్ర సెక్రటరీ నర్సింహా ముదిరాజ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పూసరాజుకు సంపూర్ణ మద్దతు

**అఖిల భారతీయ క్షత్రియ మహాసభ..**

**ముషీరాబాద్,విశాల భారతి:** నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూస రాజుకు సంపూర్ణ మద్దతు ఉంటుందని అఖిల భారతీయ క్షత్రియ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ్ సింగ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ముషీరాబాద్ లోని బిజెపి ఎన్నికల కార్యాలయంలో అభ్యర్థి పూస రాజును అఖిల భారతీయ క్షత్రియ మహాసభ ప్రతినిధులు అజయ్ సింగ్, శక్తి సింగ్, సంతోష్ సింగ్, ప్రభు సింగ్, చందు సింగ్ తో కలిసి ఉదయ్ సింగ్ కలిసి అభ్యర్థి పూస రాజును శాలువతో సత్కరించి మద్దతు తెలిపారు. అనంతరం ఉదయ్ సింగ్ మాట్లాడుతూ కమిట్మెంట్ ఉన్న నాయకులు పూస రాజు అని ఆయన కు అండగా ఉండి గెలిపించుకుంటామని తెలిపారు. బిజెపి అభ్యర్థి పూసరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల ఆదరణ తనకు ఉందని ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నగర అధ్యక్షుడు మద్దూరు శివాజీ, అధికార ప్రతినిధి బుర్ర రాజకుమార్, సాయి, ఆయుష్ తదితరులు పాల్గొన్నారు.



# శివపురి ఎన్ క్లేవ్ ఫేస్ 4 సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కాలనీ అధ్యక్షుడు నన్నూట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి కూరేళ్ల నర్సింహ్మా చారి**

**మేడిపల్లి,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివపురి ఎన్ క్లేవ్ ఫేస్ 4 సంక్షేమ సంఘం అధ్యక్షుడు నన్నూట రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి కూరేళ్ల నర్సింహ్మా చారి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ ఆదివారం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివపురి ఎన్ క్లేవ్ ఫేస్ 4 ముఖ్య సలహాదారులు మంగళంపల్లి రమేష్, రవికుమార్,నామా బాబురావు ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికల్లో అధ్యక్షుడు నన్నూట రాజేశ్వర్,ప్రధాన కార్యదర్శి కూరేళ్ల నర్సింహ్మా చారి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివపురి ఎన్ క్లేవ్ ఫేస్ 4 కాలనీ మరింత అభివృద్ధి పథంలో తీసుకుపోవడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యంగా సీసీ రోడ్డు రోడ్లు,తాగునీటి,విద్యుత్ సమస్యలను కార్పోరేటర్ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు.



# మహేశ్వరంలో కమలం గెలుపు ఖాయం

**బీజేపీ అభ్యర్థి
అందెల శ్రీరాములు యాదవ్**

**విశాల భారతి, హైదరాబాద్:**
మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీ గెలుపు ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. ఆదివారం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని రావిర్యాల, మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామాలకు చెందిన యువకులు భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. వారందరికీ బీజేపీ కండువాలు కప్పిన అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ... ప్యాబ్ సిటీలో ఉద్యోగ అవకాశాలు, కొంగర భూ సమస్యలు పరిష్కారించటంలో మంత్రి సబితమ్మ విఫలమైందన్నారు. వక్ఫ్ సహా ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు మంత్రి అనుచరులకు ధరణి ఒక వరంలా మారిందన్నారు. మహేశ్వరం గడి కోటపై బీజేపీ జెండా ఎగిరేసిన తర్వాత ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అందెల శ్రీరాములు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, ఛైర్మన్ కాంటేకార్ మధుమోహన్, కౌన్సెలర్లు ఏరుకల శివకుమార్, మహేందర్, జయరాజ్, బోద యాదగిరిరెడ్డి, హేమలత రాజు గౌడ్, జాపాల సుధాకర్, రాజమోనీరాజు, జీఎస్ కృష్ణాగౌడ్, ఏడ్ల శ్రీశైలం, శ్రీనివాస్, కార్దండ్ సురేశ్, అంబోజి శ్రీధర్, కిన్నెర ప్రశాంత్, ధన్ రాజ్, కొంగర భిక్షపతి సహా పలువురు బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు. తుమ్మలూరు నుంచి ఎంపీటీసీ మద్ది రాంరెడ్డి, బీజేపీ నాయకులు అక్కేరి యాదయ్య ,రఘువీర్, గుమ్మల్ల పాపిరెడ్డి, కొమ్మిడి రామచంద్ర రెడ్డి, తుమ్మటి యాదయ్య, శంకర్ , విష్ణు, శ్రీనివాస్ , బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల గ్రామం అంటే నాకు ప్రత్యేక స్థానం ఉందని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.





# కంటోన్మెంట్ లో భరీలో వెన్నెల

- **గద్దర్ సానుభూతి పనిచేసేనా**
- **ప్రచార అనుమతులు ఆలస్యం వెనక స్థానిక మంత్రి కుట్రచేశారని ఆరోపణలు**



**కంటోన్మెంట్, విశాలభారతి:**
ప్రతిపక్షాలను ఎన్నికల్లో ప్రచారం చేయడానికి వీలు లేకుండా అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారా? టికెట్ కన్ఫర్మ్ అయిన కూడా ప్రజల్లోకి అభ్యర్థులు ఎందుకు రావటం లేదు? పోలీసులు అనుమతులు ఇవ్వడం?లేదా? కంటోన్మెంట్ నియోజకవర్గంలో అసలేం జరుగుతోంది? అనుమతులు నిరాకరించి పరోక్షంగా ప్రతిపక్షాలను నివారణ చేసేందుకు కుట్రలు చేసినారా? దీని వెనుక ఎవరి హస్తముంది? ఎందుకు ఈ కుట్రలు చేయాల్సి వస్తోంది? కంటోన్మెంట్లో సానుభూతి పనిచేస్తుందా లేక పార్టీల ప్రభావం పనిచేఎనుందా? ఒకవైపు తండ్రి గద్దర్ మరణంతో సానుభూతితో కాంగ్రెస్ నుంచి టికెట్ పొందిన వెన్నెల కంటోన్మెంటులో పున్నమి వెన్నెలగా ఎంఎల్ఏ వెలగనుందా?

కంటోన్మెంటులో ఎవరి ప్రాభల్యం ఎక్కువగా ఉంది? కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 20 మందికి పైచిలుకు టికెట్ ఆశించి భంగపడ్డారు.రాజకీయాల్లో ఉద్దండలుగా పేరుందిన పేరొందిన వారందరూ కంటోన్మెంట్ నుండే ఉన్నారంటే టికెట్టు కోసం ఎంత తీవ్రంగా పోటీ ఉందో అర్థం చేసుకోవచ్చు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద సహసమే చేసింది అని చెప్పతప్పదు.రాజకీయాల్లో ఓనమాలు తెలియని వెన్నెల కు టికెట్ ఇచ్చి భరిలోకి దించడం అతి మీద సాము వంటిదే అయినప్పటికీ అసంతృప్తులందరినీ కలుపుకొని పోవాలని అధిష్టానం సూచించింది. మరోవైపు వార్డు నేతలు, టికెట్ ఆశించిన వారందరినీ కలుపుకొని పోయేందుకు కసరత్తు చేపట్టారు. ఇప్పటికే కొందరిని కలిసి సంప్రదింపులు చేయడం,వారిని సంతృప్తి పరచడంచేశారు. అయినా అందరూ కలిసి వస్తారు అన్న నమ్మకం లేదు.పార్టీ తీసుకున్న నిర్ణయాలు ప్రజల ఓటు బ్యాంకు తోనే గెలిచి తీరుతాని ధీమాను వ్యక్తం చేశారు వెన్నెల. స్థానిక వార్డు నేతలతో కలిసి ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేయనున్నారు.ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ భట్టి విక్రమార్క రానున్నారని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఓయూ విద్యార్థులు మద్దతు తెలిపారు. ఓయూ జాక్ నుండి 20 మంది యువత ప్రతిరోజు ప్రచారంలో పాల్గొంటారని ఆశించారు.మరోవైపు అన్ని కుల సంఘాలు తమకు మద్దతు తెలిపాయని వెన్నెల స్పష్టం చేశారు. ప్రజాయుద్ధనౌక గద్దర్ కుమార్తెగా తనను ఆదరించాలని తమ ఇంటి బిడ్డగా చూడాలని దీవించాలని కోరారు. గత వారం రోజులుగా తనకు పోలీసుల నుండి అనుమతి రాకపోవడంతో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు దీని వెనకాల స్థానిక మంత్రి కుట్ర చేశారని ఆరోపించారు. ఓటమి భయంతోనే ఇటువంటి అవంతరాలు సృష్టించేందుకు బీఆర్ఎస్ కుట్రలు చేశారని ఓయూ విద్యార్థి జాక్ నేతలు ఆరోపించారు. మరోవైపు ఆ మంత్రిపై ఉద్యమ ద్రోహి అంటూ ధ్వజమెత్తారు. కెసిఆర్ ప్రభుత్వానికి లిక్కర్ నోటిఫికేషన్ పై ఉన్న శ్రద్ధ ఉద్యోగాల నోటిఫికేషన్ పైన లేదని ఓయూ విద్యార్థులు విమర్శించారు. ఇసుక, మైనింగ్, భూ,విద్యా, మెడికల్ మాఫియా ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాలిస్తే బయటికి వస్తుందని చెప్పారు. ఇక రాష్ట్రంలో తాగునీరు పక్కన పెడితే లిక్కర్ అయితే ఏరులై పారుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు న్యాయం చేస్తామని గత రెండు పర్యాయాలు చెప్పిన ప్రభుత్వం ఈనాటి కూడా వారికి కనీస గౌరవం కల్పించలేదు తమ మానిఫెస్టోలో పొందుపరచకపోవడాన్ని వారు తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో బొల్లి కిషన్, కోట శ్రీనివాస్,సురేష్,శ్రీనివాస్ సదానంద్ గౌడ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటును మించిన ఆయుధం లేదు

- **చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి**
- **మేడ్చల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మల్లారెడ్డిది**



**మేడ్చల్, విశాలభారతి:** మంత్రి మల్లారెడ్డికి మద్దతుగా 20వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన్న చైర్ పర్సన్ మర్రి దీపిక నర్సింహారెడ్డి. ఈ సందర్బంగా వారు వార్డులోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచి, మంత్రి మల్లారెడ్డికి ఓటు వేయాలని ఓటర్లను కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటును మించిన ఆయుధం లేదని, అటువంటి అమూల్యమైన ఓటును సద్వినియోగ పరుచుకుని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో మంత్రి మల్లారెడ్డి విజయం ఖాయమని అన్నారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే ప్రజల మనిషి మంత్రి మల్లారెడ్డిని కొనియాడారు. కరోనా కష్ట కాలంలో నియోజకవర్గ ప్రజలకు ఉచిత ఐసోలేషన్ సదుపాయాన్ని కల్పించిన ఘనత, సొంత నిధులతో అభివృద్ధి పనులను చేపట్టిన ఘనత మంత్రి మల్లారెడ్డి కే దక్కుతుందన్నారు. మంత్రి మల్లారెడ్డిని ఎదుర్కొనే సత్తా ప్రతిపక్షాలలో ఎవరికీ లేదని అన్నారు. మేడ్చల్ నియోజకవర్గంలో మల్లారెడ్డి చేసిన అభివృద్ధి పనులు ఆయనకు బారి మెజారిటీతో విజయాన్ని కట్టబెడుతాయని తెలిపారు. కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని కెసిఆర్ హాట్రిక్ కొట్టడం ఖాయమని అన్నారు. తదుపరి వార్డులో గల టిఫిన్ సెంటర్ వద్ద కాసేపు సరదగా దోశలు వేసి ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు పద్మ , ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
06
సోమవారం, 06 నవంబర్ 2023
హైదరాబాద్





# సనత్ నగర్ ఆదర్శ నియోజకవర్గం

- మంత్రి తలసాని
- 50 ఏళ్లుగా జరగని అభివృద్ధి బీఆర్ఎస్ హయాంలో చేశాం

**హైదరాబాద్,విశాలభారతి:** నగరంలోనే సనత్ నగర్ ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం తన లక్ష్యం అని సనత్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం సనత్ నగర్ డివిజన్ లోని శివాజీ నగర్, గాంధీ విగ్రహం, SRT తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి వద్ద మంత్రికి మంగళ హారతులు పట్టి, పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. కారు గుర్తుకే తమ ఓటు అంటూ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాతనే సనత్ నగర్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ప్రజలు ఎదుర్కొంటున్న అనేక దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామని చెప్పారు. నగరంలోనే అత్యధికంగా సనత్ నగర్ లో పార్క్ లు ఉన్నాయని, వాటిని అన్ని అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. అదేవిధంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను కూడ ఎంతో అభివృద్ధి చేశామని తెలిపారు. మంచినీటి రిజర్వాయర్ ను నిర్మించి త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు చెప్పారు. సనత్ నగర్ నియోజకవర్గం లో 50 సంవత్సరాలలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసినట్లు వివరించారు. గతంలో ఇక్కడి నుండి గెలిచి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండి కూడా చేయలేని పనులను తాము చేశామని పేర్కొన్నారు. తాను నిత్యం ప్రజల మధ్యనే ఉంటున్నందున ప్రజల అవసరాలు, నియోజకవర్గ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పూర్తి అవగాహన ఉందని చెప్పారు. అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేందుకు మరోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మంత్రి వెంట కార్పొరేటర్ కొలన్ లక్ష్మి, డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ పి,శేఖర్, నాయకులు సరాప్ సంతోష్, ఖలీల్, సురేష్‌గౌడ్, బాలరాజు, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, జమీర్, రాజేష్, పుష్పలత, ఝాన్సీ, సరిత గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గెలుపు కోసం తండాల్లో ప్రచారం

- బిఆర్ ఎస్ గిరిజనులకు ఎంతో చేసింది
- తండాల్లో వెలుగులు నింపింది సీఎం కేసీఆర్
- బి.లక్ష్మన్ నాయక్

**సికింద్రాబాద్, విశాలభారతి:** ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ జాతీయ కమిటీ మరియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సీఎం కేసీఆర్ గిరిజనులను చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోనే గొప్పవి గిరిజనులకు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి ఈ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతిస్తున్నాము అని ఆల్ ఇండియా బంజారా స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్.లక్ష్మన్ నాయక్ అన్నారు. మా నినాదమైన మా తండాలో మా రాజ్యం అని 2456 తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడం, గిరిజన రిజర్వేషన్ 6% నుండి 10 % పెంచి లంబాడి గిరిజనుల్లో వెలుగును నింపిన మహోన్నతమైన వ్యక్తి కేసీఆర్ అన్నారు. వందల సంవత్సరాలుగా సాగు చేసుకుని బ్రతుకుతున్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇచ్చి ఆదుకున్నారు. అందుకోరకు కేసీఆర్ కి మద్దతు ఇవ్వాలని 22జిల్లాల జిల్లా నాయకత్వం రాష్ట్రం నాయకత్వం హరీష్ రావు,కేటీఆర్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ ,బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు డాక్టర్ కరాటే రాజు నాయక్ అధ్వర్యంలో 33 జిల్లాలో 100 నియోజికవర్గలో ప్రచారం చేసి బి ఆర్ ఎస్ పార్టీని గెలిపిస్తామని తీర్మానం చేశారు.అల్ ఇండియా బంజారా స్టూడెంట్ ఆర్గనైజేషన్ తెలంగాణ శాఖ రాష్ట్ర అధ్యక్షుడు బాదావత్ లక్ష్మణ్ నాయక్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్ నాయక్ప్రధాన కార్యదర్శి నరేష్‌నాయక్,రాష్ట్రకార్యదర్శి సివా నాయక్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీను నాయక్ తో పాటుగా 22 జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# బీసీ సీఎం ప్రకటించటం హర్షణీయం

- 7న,ధన్యవాద సభ విజయవంతం చేయండి
- మేకల సారాంగపణి
- గణేష్ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం



**సికింద్రాబాద్, విశాలభారతి:** బీజేపీ ద్వారానే సామాజిక న్యాయం సాధ్యం అని బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగపాణి అన్నారు.ధన్యవాద సభను విజయవంతం చేయాలని మహంకాళి జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో లాలపెట్ లో ఆదివారం జరిగిన సన్నాహక సమావేశంలో అన్నారు. రానున్న ఎన్నికల్లో అగ్రవర్ణాలకు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ లు పెద్దపీఠం వేసినట్లు, కేవలము బీజేపీ మాత్రం అన్ని వర్గాలకు సమన్యాయం చేసినట్లు చెప్పారు. బీసీ లను సీఎం చేస్తున్నట్లు ప్రకటించిన బిజేపి కి అన్నివర్గాల వారు ఓటు వేసి ఆశీర్వదించాని సరంగాపాని కోరారు. ఈ నెల 07న,నగరంలో జరిగే ధన్యవాద సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుక్క గణేష్ ముదిరాజ్ ,ఓబీసీ నేతలు కార్యకర్తలు, బీజేపీ ఐదు డివిజన్స్ అధ్యక్షుడు బీజేపీ కన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఆర్.కృష్ణ మూర్తి, కనకట్ట హరి,ప్రకాష్ శారద మల్లేష్, గౌడ్,వెంకటేష్‌గౌడ్, పోచయ్య, వేణు యాదవ్, ఆకుల శ్రీనివాస్,ప్రభు గుప్త, రమేష్, సంపత్ ,కుమార్ స్వామి,రాము వర్మ, తో పాటుగా వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి కి మద్దతుగా బైక్ ర్యాలీ



- పాల్గొన్న మేయర్ జక్క వెంకట్ రెడ్డి.
- కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి

**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణలో మరోసారి హ్యాట్రిక్ విజయం సాధించడం లక్ష్యంగా మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగురవేయాలని సంకల్పంతో మన మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి చామకూర మల్లారెడ్డి కి మద్దతుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 25వ డివిజన్లో ప్రజలతో భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నరు,మేయర్ జక్క వెంకట్ రెడ్డి ,25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి మంత్రి మల్ల రెడ్డి కి మద్దతుగా ఏర్పాటు చేసిన రోడ్ షో లో BRS పార్టీ నాయకులు ,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,పెద్దలతో కలిసి పాల్గొన్నారు.

# మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్

**బిఆర్ఎస్ పార్టీకి ఎల్లంపేట సర్పంచ్ వెన్నెల రామకృష్ణుడు , ఎంపీటీసీ కుమార్ రాజీనామా**



**మేడ్చల్ విశాలభారతి:**మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగలనుందా అంటే అవుననే సంకేతాలు వెలువడుతున్నాయి. ఇటీవల మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాజీనామా చేసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం విధితమే.ఈ నేపథ్యంలో మేడ్చల్లో మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన మార్క్ చూపించబోతున్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఉన్న తన అనుచరులను ఒక్కొక్కరిని కాంగ్రెస్ పార్టీలోకి లాగేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అందుకు అనుగుణంగా ప్రధానంగా మొదట బీసీ నాయకులను సుధీర్ రెడ్డి టార్గెట్ చేస్తున్నారు.ఇప్పటికే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీసీ వర్గానికి చెందిన తోటకూర వజ్రష్ యాదవ్ కి కేటాయించడంతో బీసీ నాయకులను కాంగ్రెస్ పార్టీలో చేర్చేందుకు సుధీర్ రెడ్డి మంతనాలు జరుపుతున్నారు. అందులో భాగంగానే మేడ్చల్ మండలంలోని ఎల్లంపేట గ్రామ సర్పంచ్ వెన్నెల రామకృష్ణుడు, ఎంపీటీసీ కుమార్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీని వీడనున్నట్లు సమాచారం.బిఆర్ఎస్ పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సుముఖంగా ఉన్నారని తెలుస్తోంది. ప్రస్తుతం మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి ముఖ్య అనుచరుడుగా ఎంపిటిసి కుమార్ యాదవ్ ఉన్నారు.మరో రెండు మూడు రోజుల్లో ఇద్దరు నేతలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంటారని పార్టీలో చర్చించుకుంటున్నారు.

# రామ్మోహన్‌గౌడ్ ఇంటికి వెళ్లిన సుధీర్‌రెడ్డి..

- మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు అని క్లారిటీ
- ఎల్బీనగర్ ఎన్నికల ప్రచారానికి ఆహ్వానం
- 2028లో ఆయన ఎమ్మెల్యే అవుతారని ధీమా



**ఎల్బీనగర్, విశాల భారతి:**

పార్టీ ఆదేశాల మేరకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే, బీఆ ర్ఎస్అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.. పార్టీ సీనియర్ నాయకుడు, ఇటీవల కాంగ్రెస్‌లో చేరి మళ్లీ బీఆ ర్ఎస్‌లోకి తిరిగి వచ్చిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఇంటికి వెళ్లారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని, ప్రచారంలో పాల్గొనా లని ఆయనను ఆహ్వానించారు. తాను, రామ్మోహన్ గౌడ్ కలిసి పనిచేయాలని సీఎం కేసీఆర్ సూచించా రని సుధీర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. తమ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని..అందర్నీ కలు పుకుని పని చేస్తామని సుధీర్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. రామ్మోహన్ గౌడ్ కలయికతో తన బలం రెట్టింపు అయిందని తెలిపారు. భవిష్యత్‌లో 2028లో ఈ నియోజకవర్గం మూడు నియోజకవర్గాలు అవు తుందని, అప్పుడు రామ్మోహన్ గౌడ్ కూడా తప్ప కుండా ఎమ్మెల్యే అవుతారన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం రా మ్మోహన్ గౌడ్ మాట్లాడుతూ తప్పకుండా తన మద్దతు సుధీర్ రెడ్డి కి ఉంటుందని తెలిపారు. గతంలో చిన్న, చిన్న పొరపాట్లు వల్ల తాము విడిపో యామని, మా మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో సుధీర్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించుకొని బీఆర్ఎస్‌సత్తా చూ పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న , సీనియర్ నాయకులు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున హాజరయ్యారు.

# కాంగ్రెస్ నాయకుడే కానీ కండువా కరువైంది

**కండువా మరిచాడు, ఫోన్ లో బిజీ అయ్యాడు**



**కూకట్పల్లి ,విశాలభారతి:** కూకట్పల్లి నియోజక వర్గం లో కాంగ్రెస్ రేంజిలో దూసుకుపోతుందని నేతలు దంకా బజాయిస్తుంటే బోయిన్పల్లి డివి జన్లో మాత్రం స్థానిక కాంగ్రెస్ నేత ఆధ్వర్యంలో పదిమంది చర్చించుకునే విధంగా వారి వివరిస్తున్న తీరు దారితీస్తుంది. వాడవాడలా ప్రచారం చేస్తూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పథకాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్నారు కానీ స్థానిక కాంగ్రెస్ నేతలు వివరిస్తున్న తీరును ఓటర్లు తప్పబ డుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నేత అని చెప్పుకుంటు న్న వారి మెడలో కాంగ్రెస్ కండువా లేకపోవడంతో అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మరికొందరు కండువా కప్పుకోవడానికి ఇష్టం లేదా? లేదా కాంగ్రెస్ పార్టీకి పని చేయడం లేదా అన్న అపోహ తెరమీదకి వచ్చింది. సాధారణంగా పార్టీ నాయకు లు,కార్యకర్తలు మొదలుకొని వారి చేతుల్లో పార్టీ కరపత్రాలు మెడలో కండువాలు ధరించి ప్రజల్లోకి వెళ్లి ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు ప్రజల మధ్య నిలుస్తారు.కానీ ఈ నేత రూటే సపరేట్ అంటు న్నాడు. ఒకవైపు ఫోనులో బిజీగా ఉంటూ మరోవైపు సైగలతో ప్రచారం చేస్తూ ప్రజలను గా ఆకట్టుకు న్నారు. నాయకులథోరిని ఇలా ఉంటే,ప్రచారంలో పాల్గొన్నకాంగ్రెస్ కార్యకర్తల పరిస్థితి ఏంటో అన్న అనుమానం రేకెత్తుతోంది.

# బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై మోడీ ప్రకటన చేయాలి

**జాజుల లింగంగౌడ్**



**సికింద్రాబాద్, విశాలభారతి:** ఈ నెల 7న ఎల్.బి స్టేడియంలో జరిగే బీజేపీ బీసీల ఆత్మగౌరవ సభకు ముఖ్యఅధితిగా వస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటన చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కా ర్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఓయూలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ. తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని బీజేపీ ప్రకటించడా న్ని బీసీ సంఘాలుగా స్వాగతిస్తున్నామని,అదేమా దిరిగా బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్యా ,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లుకల్పించాలని,బీసీల జనగణన చేయాలని,బీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసే విధంగా బీజేపీ ప్రక టన చేయాలని లింగంగౌడ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో ఈడిగ శ్రీ నివాస్, మహేశ్ యాదవ్,నాగరాజు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల పేరుతో మోసం

- మైసిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం
- జార్జ్
- బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి వలసలు

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండల పరిధిలోని మైసిరెడ్డి పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మండల అధ్యక్షుడు రమణారెడ్డి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని రాబోయే ఎన్నికలలో లబ్ది పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు దళిత బంధు, బీసీ బంధు గృ హలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు మీకు రావాలంటే బిఆర్ఎస్ కండువా కప్పుకోవా లని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి రాగానే రూ.500 లకే వంట గ్యాస్, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబాని కి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇస్తామని మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలను గుప్పించి మరోసారి ప్రజలను మోసం చేయాలని మల్లారెడ్డి చేస్తున్న అబ ద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. కార్యకర్తలందరూ సైనికుల్లాగా 30 రోజులు పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికా రంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తోటకూర జంగయ్య యాదవ్ అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు గ్రామస్తులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డబిల్ పూర్ గ్రామ అధ్యక్షుడు సంజీవరావు. ఈ కా ర్యక్రమంలో సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశలో ఈగ శ్వేతా రాజు సమక్షంలో ఆర్ జి కే కాలనీ కి చెందిన బీఆ ర్ఎస్,బిజెపి,టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు దాదాపు 300 మందితో అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగరాజు ముదిరాజ్,అహ్మద్ గూడ గ్రామ పరిధిలోని మాజీ వార్డ్ సభ్యులు లావణ్య మధుకర్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకు మాజీ బీసీ అధ్యక్షులు కె. శ్రీనివాస్ గౌడ్ తదితరులు స్వచ్ఛందంగా భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మల్లిగారి జార్జ్, హన్మంత్ రెడ్డి, రవేలి భూషణం, సద్ది దేవేందర్ రెడ్డి, మల్లి గారి జీవన్, డబిల్ పురం ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.





# 'తొర్రూరులో ఇంటింటి ప్రచారం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందిందని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూ రులో బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి లక్ష్మారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలితాలు ప్రజలకు అందుతున్నా యని తెలిపారు. ఇబ్రహీంపట్నంలో బీఆ ర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు సూచించారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ప్రభువర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.